నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

ఆదివారం 22 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 22, 2023 | NAGARKURNOOL | పేజీలు : 12 PAGES

## మనస్సున్న మారాజు కేసీఆర్ సారు..



కేంద్రంలోని మోదీ సర్కారు సిలిండర్ ధరను రూ.1,250కు పెంచి పేదల కడుపు కొడుతున్నది. పదేండ్లలోనే సిలిండర్ ధర డబుల్ అయ్యింది. సీఎం కేసీఆర్ సారు రూ.400కే సిలిండర్ ఇస్తామనడం చాలా సంతోషంగా ఉంది. కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, న్యూట్రీషన్ కిట్, అంగన్వాడీల్లో భోజనంలాంటి పథకాలు అమలు చేసింది కేసీఆరే. సగానికిపైగా గ్యాస్ ధరను తగ్గించి ఇస్తుండటం గొప్ప విషయం. సీఎం కేసీఆర్‌కు మా మద్దతు ఇస్తాం.

- కురువ లక్ష్మి, నాగర్‌కర్నూల్

## అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన బావాజీపల్లి, ఇంద్రకల్‌కు చెందిన కాంగ్రెస్ నేతలు



8

ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఇంద్రకల్ కాంగ్రెస్ నాయకులు

సెంటర్ స్ప్రెడ్‌లో..

## గులాబీజెండా ఎగరడం ఖాయం

8

- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు
- ఖానాపూర్‌లో ఇంటింటి ప్రచారం



# సిలిండర్ ₹400లే..

మ్యానిఫెస్టోలో ప్రకటించిన బీఆర్ఎస్

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. పేదలు, సామాన్యుల బాధలు తెలిసిన సీఎం కేసీఆర్ అద్భుత పథకానికి రూపకల్పన చేశారు. పేదలపై మోదీ సర్కారు సిలిండర్ బండభారం మోపితే.. గులాబీ పార్టీ బాస్ మాత్రం తక్కువ ధరకే గ్యాస్ అందించాలని నిర్ణయించారు. త్వరలో హ్యాట్రిక్ విజయం అనంతరం ప్రభుత్వం ఏర్పాటయ్యాక వంట గ్యాస్ ధరను భారీగా తగ్గిస్తామని ప్రకటించారు. కేంద్రం పెంచే ధరలతో సంబంధం లేకుండా రూ.400కే అందజేస్తామని వెల్లడించారు. దీంతో ఉమ్మడి పాలమూరు జిల్లాలో 15 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనున్నది. ఒక్కో సిలిండర్‌పై ప్రస్తుతం ఉన్న రేట్ల ప్రకారం రూ.600పైగానే భారం తగ్గే అవకాశం ఉన్నది. పేదలు, ముఖ్యంగా మహిళలు కేసీఆర్ ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ చూసినా మ్యానిఫెస్టోపైనే చర్చ కొనసాగుతున్నది. పేదలకు లబ్ధి చేకూర్చేలా పథకాలు అందించడంలో బీఆర్ఎస్‌కు ఇంకెవరూ సాటిరారని ప్రశంసలు గుప్పిస్తున్నారు. మళ్లీ సీఎంగా కేసీఆరే రావాలని ముక్తకంఠంతో ప్రకటిస్తున్నారు. మోదీ సర్కారు ధరల మోతతో 30 శాతం కుటుంబాలు మళ్లీ కట్టెలపొయ్యి వెలిగిస్తుండగా.. తెలంగాణ ప్రభుత్వ నిర్ణయంతో వీరందరికీ లబ్ధి కూరి గ్యాస్ పొయ్యి వాడనున్నారు.

– మహబూబ్‌నగర్, అక్టోబర్ 21
(నమస్తే తెలంగాణ ప్రతినిధి)




- గృహిణులకు బీఆర్ఎస్ అద్భుత వరం
- మళ్లీ అధికారంలోకి రాగానే అమలు
- ఒక్కో సిలిండర్‌పై రూ.600పైనే భారం
- ఉమ్మడి పాలమూరు జిల్లాలో 15 లక్షల కుటుంబాలకు ప్రయోజనం
- ఎక్కడ చూసినా మ్యానిఫెస్టోపైనే చర్చ
- మళ్లీ కేసీఆర్ సర్కారే రావాలని ఆకాంక్ష
- కేంద్రం బండభారంపై మహిళల కన్నెర్ర
- మళ్లీ 30 శాతం కుటుంబాలకు కట్టెలపొయ్యే గతి
- కేసీఆర్ నిర్ణయంతో తగ్గనున్న భారం

- 26న అచ్చంపేటలో సీఎం కేసీఆర్ పర్యటన
- జననేతకు ఘనస్వాగతం పలుకుదాం
- సభకు వచ్చిన జనాన్ని చూసి ప్రతిపక్షాలకు వణుకుపుట్టాలె..
- 50వేల మెజార్టీతో బీఆర్ఎస్ గెలుపు ఖాయం
- విలేకరుల సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

## లక్షమందితో గర్జిద్దాం

ఈనెల 26వ తేదీన అపర భగీరథుడు, సీఎం కేసీఆర్ అచ్చంపేటకు వస్తున్నారని, ఆయన పర్యటనను విజయవంతం చేసేందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ బహిరంగ సందర్భంగా అచ్చంపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు లక్ష మందిని తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, వచ్చిన జనాన్ని చూసి కాంగ్రెస్‌కు దిమ్మతిరగాలని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని రాద్ధాంతాలు చేసినా అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్‌కు శ్రీరామరక్ష అన్నారు.

– అచ్చంపేట, అక్టోబర్ 21



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు

8

## మళ్లీ గెలిచేది బీఆర్ఎస్సే..

- కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు
- అభివృద్ధిని చూసి జనాలు ఆదరించాలి
- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- గులాబీ పార్టీలో చేరిన జూపల్లి వర్గీయులు

8



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి